వడ్డాది లో హర్ ఘర్ తిరంగా ర్యాలీ...

పాల్గొన్న ఎమ్మెల్యే రాజు

విశాలాంధ్ర-బుచ్చయ్యపేట : మండలంలోని వడ్డాది హై స్కూల్ నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు దేశం మొత్తం ఆగస్టు 2వ తేదీ నుండి 15వ తేదీ వరకు హర్ ఘర్ తిరంగా యాత్ర నిర్వహణలో భాగంగా స్థానిక శాసనసభ్యులు కే ఎస్ ఎన్ ఎస్ రాజు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 15వ తారీఖున స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకుని దేశభక్తిని చాటి చెప్పే విధంగా ఈ ర్యాలీ నిర్వహించడం జరిగిందని ప్రతి ఇంటి మీద జాతీయ జెండాతో ఫోటో దిగి హర్ ఘర్ తిరంగా డాట్ కామ్ లో పోస్ట్ చేయాలని కోరారు అదేవిధంగా ప్రతి మండల మరియు నియోజవర్గ కేంద్రాలలో ఇళ్ల వద్ద, ప్రభుత్వ కార్యాలయల లో జాతీయ జెండా ఎగరవేసి జెండాకు వందనం చేసి దేశభక్తిని చాటి చెప్పాలని తెలిపారు. ..

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం...పొంచి ఉన్న ప్రమాదం...

ఫిర్యాదు చేసినా స్పందించని అధికార యంత్రాంగం

విశాలాంధ్ర-బుచ్చయ్యపేట: విద్యుత్ తీగలు ప్రజల ప్రాణాలను హరించే స్థితిలో ఉన్నాయి. ఈ తీరుపై సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని సీతయ్యపేట గ్రామంలో మెయిన్ రోడ్‌లో చేతికి అందే ఎత్తులో విద్యుత్ తీగలు వేలాడుతున్నాయని వాపోతున్నారు. స్తంభాల మధ్య దూరం ఎక్కువగా ఉండడం, పాత స్తంభాలు పైన ఉన్న కేసారాలు తుప్పు పట్టిపోయి శిథిలావస్థకు చేరడం వల్ల ఎప్పుడెప్పుడు విరిగిపోతాయో అన్న భయం ప్రజలలో నెలకొంది. గాలులు వీస్తున్న సమయంలో తీగలు షార్ట్ సర్క్యూట్‌లు జరుగుతున్నాయని, కొన్నిసార్లు తీగలు మధ్యలో జాయింట్ల ఉండడం వలన ఏక్షణంలో తెగిపడిపోతాయోనని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు.

"పలు ధపాలుగా ఫిర్యాదు చేస్తున్నా స్పందన లేదు"

గ్రామస్తులు మాట్లాడుతూ, గత కొన్ని సంవత్సరాలుగా ఈ సమస్యను విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నామని, కానీ ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. పాత స్తంభాల పైన

ఉన్న కేసారాలు తొలగించి కొత్తవి ఏర్పాటు చేయాలని, తీగల ఎత్తును పెంచాలని గ్రామస్తులు అధికారుల డిమాండ్ చేశారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా రోడ్డున ప్రయాణిస్తున్న ప్రయాణికులు తోపాటు గ్రామస్తులు, మూగజీవాలు ప్రాణాల మీదకు తెచ్చుకునే పరిస్థితి ఏర్పడుతోందన్నారు. గ్రామంలో ఇతర ప్రాంతాల్లో కూడా విద్యుత్ తీగలు అత్యంత తక్కువ ఎత్తులో వేలాడుతుండటంతో ఎత్తైన వాహనాలు, ట్రాక్టర్లు వెళ్లే సమయంలో ప్రమాదం పొంచి ఉందని గ్రామస్తులు చెప్పారు. హైటెన్షన్ లైన్లు ఉన్నచోట జంగిల్ క్లియరెన్స్ చేపట్టలేదని దీనివలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, వెంటనే చర్యలు తీసుకోకపోతే తీవ్ర ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

సిపిఐ రాష్ట్ర 28వ మహాసభలను జయప్రదం చేయండి

జిల్లా కార్యదర్శి మాకిరెడ్డి రామనాయుడు

విశాలాంధ్ర-అనకాపల్లి: జిల్లా కేంద్రంలో ఉన్న భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) కార్యాలయంలో ఆగస్టు 20 నుండి 25వ తేదీ వరకు ఒంగోలులో జరిగే సిపిఐ రాష్ట్ర 28వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ గోడపత్రికలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మాకిరెడ్డి రామనాయుడు మాట్లాడుతూ. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల అభివృద్ధిని పక్కనపెట్టి కార్పొరేట్ వ్యక్తుల చేతుల్లోకి దేశాన్ని దేశ సంపదనే దోచిపెట్టి ప్రజలు బ్రతకానికే భారంగా ఉండే పరిస్థితులను తీసుకొస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మహాసభలకు ఎంతో ప్రాముఖ్యత ఉందని కాబట్టి ఈ మహాసభలలో ఆర్థిక,రాజకీయ,సామాజిక అంశాలపై,ప్రభుత్వల ప్రజా వ్యతిరేక విధానాలపై,దేశ సమైక్యత,సమగ్రత కోసం, విభజన హామీల అమలు కోసం,పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి కోసం,పరిశ్రమిక అభివృద్ధి,విద్యార్థి,యువజన, శ్రామిక, మహిళ,దళిత,మైనారిటీల సమస్యలపై మరియు ఉద్యోగ,ఉపాధ్యాయ,కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్,స్కీం వర్కర్ల సమస్య పరిష్కారం కోసం భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకొని సమరశీల పోరాటాలకు సమయత్తమయ్యేందుకు ఈ మహాసభలు వేదిక కానున్నాయని అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో ఎన్డీఏ డబల్ ఇంజన్ సర్కార్ అని చెప్పుకుంటున్న ప్రభుత్వం ఎన్నికల్లో చెప్పిన సూపర్ సిక్స్ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా వాయిదాల పర్వం కొనసాగిస్తూ అటు విద్యార్థుల యువజనలకు స్కాలర్షిప్, ఫీజు రీఎంబర్స్మెంట్లు ఇవ్వడంలో కానీ నిరుద్యోగ భృతి మరియు ఉద్యోగ అవకాశాలపై ఆశలు ఆవిరైపోయే విధంగా ప్రభుత్వం వలన కొనసాగిస్తుందని దీనికి వ్యతిరేకంగా సిపిఐ రాష్ట్ర మహాసభల అనంతరం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పెద్ద ఎత్తున ఉద్యమస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు,జిల్లా కార్యవర్గ సభ్యులు గురుబాబు, ఫణీంద్ర కుమార్ మరియు పార్టీ నాయకులు పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

కోళ్ల వ్యర్థాలతో కంపు కొడుతున్న కరక గెడ్డ...

విశాలాంధ్ర -బుచ్చయ్యపేట: మండలంలోని చింతపాక, సీతయ్యపేట, కరక గ్రామాలకు మధ్యస్థంగా ఉన్న చింతపాక బస్ స్టాప్ సమీపంలో ఉన్న వంతెన డంపింగ్ యార్డ్ గా మారిపోయింది. అనేక వ్యర్థాలను పడవేయడమే కాక స్థానిక వ్యాపారస్తులు ఇష్టా రీతిగా కోళ్ల వ్యర్థాలను తీసుకొచ్చి బ్రిడ్జి కింద భాగంలో పడేస్తుండడంతో దారిని పోయే ప్రయాణికులకు భరించరాని కంపు కొడుతుందని అంతేగాక కోళ్ల వ్యర్థాల కొరకు కుక్కలు అధికంగా ఉండడంతో అవి ఎక్కడ కరుస్తాయోనని వాహనదారులు, పాదచారులు భయభ్రాంతులకు గురవుతున్నారు. సంబంధించిన శాఖకు సంబంధించిన అధికారులు ఈ సమస్యను పరిష్కరించాలని అదేవిధంగా గడ్డలో ఉన్న జంగిల్ క్లియర్ చేసి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరుతున్నారు.

సోలార్ విద్యుత్తును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-కోటవురట్ల: విద్యుత్ వాడకం దారులందరూ ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం ద్వారా లభించే సోలార్ విద్యుత్తును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని మండల విద్యుత్ శాఖ అధికారి పరమేశ్వరరావు అన్నారు. బుధవారం బి కే పల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ పెట్ల లింగం నాయుడు ఆధ్వర్యంలో సోలార్ విద్యుత్ వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం ద్వారా సోలార్ విద్యుత్తు కనెక్షన్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎస్సీ ఎస్టీ లబ్ధిదారులకు ప్రభుత్వం ఉచితంగా సోలార్ కనెక్షన్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. సోలార్ విద్యుత్తును ఉత్పత్తి చేసి విక్రయించడం ద్వారా ఆదాయం సమకూరుతుందన్నారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్లు సత్తిబాబు, వల్లి, గ్రామస్తులు పాల్గొన్నారు.

బిఎల్ఓ విధుల నుండి మినహాయించాలి

విశాలాంధ్ర-కే కోటపాడు: గ్రామపంచాయతీ కార్యదర్శులను బూత్ లెవెల్ ఆఫీసర్ విధులనుండి మినహాయించాలని కోరుతూ బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సాంబశివరావుకు వినతిపత్రం అందించారు. పంచాయతీ కార్య దర్శులు అనేక పనుల వత్తిడితోసతమాతమవుతున్నామని గ్రామాల్లో రక్షిత త్రాగునీటి సరఫరా పారిశుధ్య నిర్వహణ ఘన వ్యర్ధ పదార్థాల నిర్వహణ ఇంటి పన్నులు వసూలు ఉదయం నుండే తడి పొడి చెత్త సేకరణ గూర్చి ప్రజలకు అవగాహన కలిగించడం తదితర ఎన్నో పనులు నిర్వహిస్తున్నామన్నారు. అలాగే గ్రామ సచివాలయాలకు డి డి ఓ లుగా వ్యవహరిస్తూ , ప్రతిరోజు సిబ్బందిని పర్యవేక్షిస్తూ వివిధ సర్వేలతో పనివత్తిడికి గురవుతున్నామని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. రాబోయే పంచాయితీ ఎన్నికల్లో కార్యదర్శుల పాత్ర ఎంతో కీలకంగా ఉంటుందన్నారు. ఇంతటి విస్తృతమైన పని భారం ఉన్నందున బిఎల్ఓ విధులనుండి మినహాయించాలని వారు కోరారు. వినతిపత్రం అందించిన వారిలో చౌడువాడ కే. కోటపాడు పంచాయతీ కార్యదర్శిలు సురేష్ బాబు శ్రీనివాస్ తో పాటు 16 గ్రామ పంచాయతీలకు చెందిన కార్యదర్శులు ఉన్నారు.

రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ ఏజెంట్ లోకవరపు బుచ్చయ్య నాయుడు అదృశ్యం

కృష్ణదేవి పేటఎస్సై వై తారకేశ్వరరావు

విశాలాంధ్ర-గొలుగొండ : ఎస్వీఎస్ రియల్ ఎస్టేట్ శుభ గృహ రియల్ ఎస్టేట్ కంపెనీల్లో కన్సల్టెంట్ ఏజెంట్గా పనిచేస్తున్న కృష్ణ దేవి పేట గ్రామానికి చెందిన యువకుడు లోకవరపు బుచ్చయ్య నాయుడు 32 అదృశ్యం అయ్యారని కృష్ణదేవిపేట ఎస్సై వై తారకేశ్వరరావు తెలిపారు. బుధవారం స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో ఎస్సై తారకేశ్వరరావు మాట్లాడుతూ విశాఖపట్నంలో మద్దిలపాలెం లో నివాసం ఉంటూ కన్సల్టెంట్ ఏజెంట్గా పనిచేస్తున్న లోకవరపు బుచ్చయ్య నాయుడు ఈ నెల 6 న మద్దెలపాలెం నుండి ఏపీ 31 డిపి 56 76 బండి పై తన స్వగ్రామం కృష్ణదేవపేట బయలుదేరాలని అన్నారు. అదే రోజు రాత్రి 9 గంటల సమయంలో కుటుంబ సభ్యులు ఫోన్ చేయగా తాళ్లపాలెం వద్దకు వచ్చానని చెప్పాడు. తిరిగి 11 గంటల సమయంలో కుటుంబ సభ్యులు ఫోన్ చేయగా ఫోన్ స్విచ్ ఆఫ్ అని వచ్చింది అన్నారు. అయితే తాళ్లపాలెం నుండి పన్నూరు పాలెం సెట్టిపాలెం పరిసర ప్రాంతంలో చివరిసారిగా వచ్చినట్లు సమాచారం ఉందని కానీ అతని ఆచూకీ లభ్యం కాలేదన్నారు అయితే తప్పిపోయిన వ్యక్తి ఆచూకీ ఎవరైనా తెలిపినట్లైతే వారికి తగిన పారితోషకం ప్రకటించాలని అన్నారు. సమాచారం తెలిస్తే 7075331252,9652630080 నంబర్లకు సమాచారం అందించాలని కోరారు.

2వ రోజు జిందాల్ పరిశ్రమకు చెత్త తరలింపు



విశాలాంధ్ర -మునగపాక: విశాఖపట్నం జిల్లా కాపులుప్పాడలోని జిందాల్ పరిశ్రమకు 2వ రోజు మునగపాక గ్రామంలో సేకరించిన చెత్తను తరలిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ దిమ్మల అప్పారావు తెలిపారు.బుధవారం లారీల ద్వారా చెత్త తరలింపు పనులను గ్రామ సర్పంచ్ దిమ్మల అప్పారావు పర్యవేక్షించారు. మునగపాక లోని చెత్తను స్టాక్ పాయింట్ నుంచి పది పెద్ద లారీలతో చెత్తను తరలిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన శివ శంకర్

విశాలాంధ్ర-రాంబిల్లి: మండలంలో గోకివాడ గ్రామానికి చెందిన పొట్నూరి శివ శంకర్ ను నూతనంగా దిమిలి పి ఎ సి ఎస్ ఛైర్మన్ గా నియమించడంతో బుధవారం అచ్యుతాపురంలో గల ఎమ్మెల్యే నివాసం వద్ద నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల పార్టీ అధ్యక్షులు పప్పల నూకన్న దొర,కొత్తూరు ఎంపిటిసి సన్యాసిరావు,గోకివాడ ఎంపిటిసి బాబ్జీ, మురకాడ ఎంపిటిసి తాతాజీ, కొత్తూరు సర్పంచ్ సాయి, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయం

విశాలాంధ్ర-పాయకరావుపేట : మండలంలో బుధవారం కురిసిన వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ముఖ్యంగా పాయకరావుపేట పట్టణంలోని అంబేద్కర్ కాలనీ, రాజీవ్ కాలనీ, ఇందిరా కాలనీలలో ఇళ్ల మధ్యలో వర్షం నీరు నిలిచిపోయి రాకపోకలకు అంతరాయం కలిగింది. వర్షం కురిసినప్పుడల్లా తాము నివాసం ఉంటున్న ఇళ్ల చుట్టూ వర్షం నీరు చేరి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆ ప్రాంత వాసులు వాపోతున్నారు. ఎక్కువ రోజులు వర్షం కురిస్తే వర్షం నీరు ఇళ్లలోకి చేరుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షం తగ్గిన తర్వాత కూడా బురద, దుర్వాసనతో రోగాల బారిన పడుతున్నామని, వర్షం నీరు నిల్వ ఉండిపోకుండా అధికారులు శాశ్వత చర్యలు చేపట్టాలని ఆ ప్రాంత వాసులు కోరుతున్నారు.

నివాస గృహాలపై రుణాలు

పిఎసిఎస్ ఛైర్పర్సన్ కొప్పిశెట్టి బుజ్జి

విశాలాంధ్ర-నక్కపల్లి : నక్కపల్లి ప్రాథమిక సహకార సంఘం ద్వారా నివాస గృహాలపై ఐదు లక్షల రూపాయల వరకు రుణాల పొందడానికి అవకాశం ఉందని పిఎసిఎస్ ఛైర్పర్సన్ కొప్పిశెట్టి బుజ్జి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సొసైటీ ద్వారా నివాస గృహాలపై ఐదు లక్షల రూపాయల వరకు తక్కువ వడ్డీతో రుణాలు ఇవ్వడం జరుగుతుందని రుణాలు కావలసినవారు సంబంధిత పత్రాలతో సంప్రదించనని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు కోసూరు శ్రీనివాసరావు మన బాలకొండ బాబు సెక్రటరీ శ్రీనివాసరావు సిబ్బంది ఖాన్ తదితరులున్నారు

ఒరేయ్ లగెత్తరో .. పోలీసుల డ్రోన్ వచ్చేసింది

అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి..

పట్టణ శివారుల్లో డ్రోన్లతో నిర్మానుష్య ప్రాంతాల్లోనూ గస్తీ

విశాలాంధ్ర-నర్సీపట్నం రూరల్: ఒరేయ్ ఆజామూ పోలీసుల డ్రోన్ వచ్చేస్తుంది లగెత్తరో అంటూ నిర్మానుష్య ప్రాంతాలు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్న ఆకతాయిలు డ్రోన్ ను చూసి పరుగులు పెడుతున్నారు. ఆకతాయిలపై ఉక్కు పాదం మోపుతూ శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు ఆధునిక సాంకేతికతను ఉపయోగించి నేర నియంత్రణను తగ్గిస్తున్నారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు నర్సీపట్నం డీఎస్పీ పి. శ్రీనివాసరావు, సీఐలు జి. గోవిందరావు , ఎస్. రేవతమ్మ , ఎస్ఐలు , తమ సిబ్బందితో పగలు,రాత్రి వేళల్లో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు డ్రోన్ పోలీసింగ్‌ను సమర్థవంతంగా అమలు చేస్తున్నారు. ముఖ్యంగా నిర్మానుష్య ప్రాంతాలు, పట్టణ శివార్లలో గంజాయి వినియోగం, పేకాట, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలపై డ్రోన్లతో ప్రత్యేక నిఘా పెట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా డ్రోన్ సాంకేతికతను విరివిగా ఉపయోగిస్తున్న సంగతి తెలిసిందే. దీని సాయంతో నర్సీపట్నం పరిసర గ్రామాల శివార్లలో జరిగే అక్రమాలకు అడ్డుకట్ట వేస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారిగుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నారు . డ్రోన్ ద్వారా ఐసోలేటెడ్ ప్రాంతాలలో ఓపెన్ డ్రింకింగ్, ఈవ్ టీజింగ్, గంజాయి తాగడం, ఇతర అసాంఘిక కార్యకలాపాలపై, చెడు నడవడిక కలిగిన వ్యక్తుల ఉక్కు పాదం మోపారు. క్షేత్రస్థాయిలో నేరాల నియంత్రణకు డ్రోన్లు క్రియాశీలకంగా ఉపయోగిస్తున్నారు. ప్రతి పోలీసు స్టేషన్ నుంచి టెక్నాలజీ వినియోగంపై అవగాహన ఉన్న కానిస్టేబుళ్లను ఎంపిక చేసి నిపుణుల పర్యవేక్షణలో వారికి డ్రోన్ ఆపరేటర్లుగా శిక్షణ ఇచ్చారు. దీంతో ఓపెన్ డ్రింకింగ్, గంజాయి, పేకాట, కోడిపందేలనియంత్రణ, డ్రోన్ తో సులభంగా గుర్తించే అవకాశం ఉండడంతో నేర నియంత్రణ తగ్గే అవకాశాలు ఉన్నాయి.

రాష్ట్రవ్యాప్తంగా ఆటో కార్మికులు ఆదుకోవాలి : ఏఐటీయూసీ

విశాలాంధ్ర-యలమంచిలి: రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు పథకం ప్రభుత్వం ప్రవేశపెట్టడం వల్ల రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ఆటో కార్మికుల కు తీవ్ర అన్యాయం జరుగుతుంది కాబట్టి వాళ్లకి వాహన మిత్రుల ద్వారా 30000 రూపాయలు ఇవ్వాలని జిల్లా ఆటో వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి జిల్లా కార్యదర్శి గణిశెట్టి ఏసుదాసు డిమాండ్ చేశారు. బుధవారం యలమంచిలి డివిజన్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఆటో కార్మికులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఏసుదాస్ మాట్లాడుతూ ఆటో కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని ఆటోలపై ఉన్నటువంటి అన్ని రకాల టాక్స్ లు తగ్గించాలని డీజిల్ గ్యాస్ సబ్సిడీపై ఇవ్వాలని అన్నారు. ఉబర్ వాల వంటి సర్వీస్ ను ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించాలని ఆటో కొనుగోలుకు సబ్సిడీ రుణాలు ఇవ్వాలని తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ కి వినతిపత్రి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఆటో యూనియన్ అధ్యక్షులు కొటారు తాతాజీ, పట్టణ ఆటో యూనియన్ అధ్యక్షులు అల్లిమల్ల నాగు, జీ విశ్వనాథం, అప్పలనాయుడు, కంబాల అప్పుడు దిమిల్ స్టాండ్ నుంచి అప్పారావు ఎం కొండలరావు పాల్గొన్నారు.

సబ్బవరం లో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

విశాలాంధ్ర-సబ్బవరం: ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానిక రేంజర్స్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో విద్యార్థినులు, అధ్యాపకులు పాత సబ్బవరం నుండి ఎన్టీఆర్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయడమే ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. ఇది మన దేశం పట్ల మనకున్న ప్రేమని, ఐక్యతని తెలియజేస్తుందన్నారు. ఆగస్టు 13 నుండి 15 వరకు నిర్వహించే హర్ ఘర్ తిరంగా ర్యాలీలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్బవరం మండల పార్టీ అధ్యక్షులు గొంప నరసింగ రావు,జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి గొర్ల రామనాయుడు,పెందుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మెంబర్ రెడ్డి రామ నాయుడు,మండల ప్రధాన కార్యదర్శి పెచ్చెట్టి అప్పారావు,జిల్లా కార్యవర్గ సభ్యులు కే. శ్రీనివాస్ వర్మ,మండల పార్టీ కార్యదర్శి బొడ్డు సోమ నాయుడు,రేంజర్ డిఫెన్స్ అకాడమీ ప్రిన్సిపల్ గారు పోతల సత్యనారాయణ, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మాడుగులలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ

విశాలాంధ్ర -వి.మాడుగుల: స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రధాని పిలుపుమేరకు మాడు గులలో బుధవారం బిజేపీ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. మెయిన్ రోడ్డులో గుండా 25 మీటర్ల జాతీయ జెండాతో ఈ ర్యాలీ సాగింది. అనంతరం బస్టాండ్ ఆవరణలో ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహం దగ్గర నుండి విద్యార్థులతో దేశభక్తి గేయాలు ఆలపించి అనంతరం మానవహారం చేపట్టారు. అనంతరం దేశ నాయకులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మండల సతీష్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మండల సంతోషి సుబ్బలక్ష్మి, జిల్లా ఆర్యవైశ్య ఉపాధ్యక్షులు శ్రీనాథు శ్రీనివాసరావు, జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి రొబ్బా మహేష్, బిజెపి మండల అధ్యక్షులు మెలిపాక స్వామి, అంగన్వాడీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటింటా జాతీయ జెండా ఎగురవేయాలి

విశాలాంధ్ర-కే కోటపాడు : స్వాతంత్రయ దినోత్సవం సందర్భంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. బుధవారం మండల కేంద్రం కే కోటపాడు లో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జాతీయ జెండాను గౌరవించాలన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు కుటుంబ సభ్యులు ఎవరైనా ఉంటే వారిని సగౌరవంగా సన్మానించాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపుమేరకు ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేయాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాఠశాల విద్యార్థులు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

సిపిఐ అనకాపల్లి జోనల్ కార్యదర్శి గా తాకాసి



విశాలాంధ్ర-అనకాపల్లి: సిపిఐ అనకాపల్లి జోనల్ కార్యదర్శిగా తాకాసి వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శిగా వై.ఎన్. ఎన్నికయ్యారు. అనకాపల్లి లో జరిగిన సిపిఐ జోనల్ మహాసభ వీరితోపాటు కమిటీ సభ్యులుగా కోరిబిల్లి శంకర్రావు, శ్రీరామదాసు అబ్బులు, కరణం మాణిక్యాలరావు, కొమ్మనాపల్లి వెంకటరమణ, పి. నూక ప్రసాద్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరు పత్రికల వారితో మాట్లాడుతూ. అనకాపల్లి జోనల్ పరిధిలో ఉన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తామని చెప్పారు.

15 మద్యం స్వాధీనం చేసుకున్న పోలీసులు

విశాలాంధ్ర-యస్ .రాయవరం : మండలంలోని కొరుప్రోలు గ్రామంలో 15 మద్యం సీసాలను ఎస్ రాయవరం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు స్థానిక ఎస్సై ఏ విభూషణరావు అందించిన వివరాలు ప్రకారంగా గ్రామంలో ఒక వ్యక్తి మద్యం అమ్మకాలు చేస్తున్నాడని సమాచారంతో తనిఖీలు చేయగా ఆ వ్యక్తి నుండి 15 మద్యం సీసాలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

ఎస్ .రాయవరం ఎంపీపీ పదవిని దక్కించుకున్న బొలిశెట్టి వర్గం

- టిడిపి మద్దతుతో గెలిచిన ఎంపీపీ వెంకటలక్ష్మి
- వైసిపి పోటీతో ఉత్కంఠ రేపిన ఎంపీపీ ఎన్నిక

విశాలాంధ్ర-యస్ .రాయవరం : ఎస్ .రాయవరం మండల పరిషత్ అధ్యక్ష పదవి బొలిశెట్టి గోవిందరావు వర్గానికి దక్కింది. ఎంపీపీ పదవికి ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ ఇవ్వడంతో ఎన్నికల అధికారి మనోరమ ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించారు .వాస్తవానికి గత మండల ఎన్నికల్లో ఈ మండల పరిషత్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి పూర్తి మెజార్టీ వచ్చింది .అయితే ఇటీవల వైయస్సార్ పార్టీ కి మండల పార్టీ అధ్యక్షులు సీనియర్ నాయకులు బొలిశెట్టి గోవిందరావు రాజీనామా చేసిన విషయం తెలిసిందే . రెండు నెలల క్రితం ఎంపీపీ పదవికి కొరుప్రోలు ఎంపీటీసీ వెంకటలక్ష్మి రాజీనామా చేయడంతో ఇన్ చార్జ్ ఎంపిపి గా వైస్ .ఎంపీపీ బొలిశెట్టి గోవిందరావు కొనసాగుతున్నారు. పార్టీ కార్యక్రమాలకు దూరం కావడం ఇదే సమయంలో ఎంపీపీ ఎన్నిక నోటిఫికేషన్ రావడంతో రాజకీయ పరిణామాలు మారాయి. వైసీపీ నుంచి ఎంపీపీ అభ్యర్థిని పోటీ చేయించాలని వైసిపి జిల్లా పెద్దలు ఆదేశించడంతో మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు పెట్టుగోళ్లపల్లి ఎంపీటీసీ వియ్యపు సత్య సూరి విజయకుమారి ని ఎంపిక చేశారు .దీంతో వైస్ .ఎంపీపీ బొలిశెట్టి గోవిందరావు తన వర్గానికి చెందిన కొరుప్రోలు ఎంపీటీసీ కేసుబోయిన వెంకటలక్ష్మిని మరల ఇండిపెండెంట్ ఎంపీపీ అభ్యర్థిగా పోటీ పెట్టారు. బుధవారం జరిగిన ఎన్నిక లో ఎన్నికల అధికారి పోటీ చేసే అభ్యర్థులను ప్రకటించి అభ్యర్థుల వారీగా ఓటింగ్ నిర్వహించారు .అందులో వైసిపి అభ్యర్థి కి ఎనిమిది మంది మద్దతు పలగా ఇండిపెండెంట్ అభ్యర్థి వెంకటలక్ష్మి కి బొలిశెట్టి గోవిందరావు వర్గాంచిన ఎనిమిది మందితో పాటు టిడిపికి చెందిన ముగ్గురు ఎంపీటీసీలు మద్దతు పలకడంతో వెంకటలక్ష్మి ఎంపీపీ గా ఎంపిక అయ్యారు . ఆ తర్వాత ఎన్నికల అధికారి అధికారికంగా ప్రకటించారు . వైసిపి పోటీ పెట్టిన పార్టీకి రాజీనామా చేసిన బొలిశెట్టి గోవిందరావు తమ వర్గానికి చెందిన వ్యక్తిని ఎంపీపీగా గెలిపించుకోవడంతో చర్చనీయాంశంగా మారింది . ఎంపీపీ అభ్యర్థుల పోటీ సమయంలో ఎవరైనా పోటీ చేస్తారా అని ఎన్నికల అధికారి అడిగే సమయంలో పెదగుమ్ములూరు ఎంపీటీసీ నకనబోయిన వెంకటలక్ష్మి తాను పోటీ చేస్తానని అనడంతో ప్రతిపాదన చేసే ఎంపీటీసీ బలపరిచే ఎంపీటీసీ లేకపోవడంతో ఆమె అభ్యర్థిత్వాన్ని ఎన్నికల అధికారి తిరస్కరించారు. అయితే ఎంపీపీ ఓటింగ్ సమయంలో బొలిశెట్టి వర్గానికి మద్దతు పలకడం కోసమెరువు .ఎన్నిక ప్రారంభమైన 20 నిమిషాల తర్వాత వాకపాడు ఎంపీటీసీ జనసేన చెందిన పేర్ల మాధవ్ సమావేశ మందిరానికి రావడం జరిగింది. ఆలస్యం అవ్వడంతో ఎన్నిక కేంద్రంలోకి అనుమతించలేదు. ఎన్నికల అధికారి ఎన్నికైన ఎంపీపీ చేత ప్రమాణ స్వీకరణ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు . ఎంపీపీ చాంబర్లో ఆమెను కుర్చీలో కూర్చోబెట్టి అనంతరము సన్మానించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ ఎల్ రామకృష్ణ ఎస్సై ఏ .విభూషణరావు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ ,జడ్పిటిసి కాకర దేవి ,మాజీ ఎంపీపీ లు బొలిశెట్టి శారద కుమారి ,కోన లోవ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి గ్రామీణ యువజన మందిరం ఆధ్వర్యంలో నాటిక ప్రదర్శనలు

విశాలాంధ్ర -మునగపాక: మేజర్ పంచాయతీ మునగపాక గ్రామంలో ఈ నెల 14,15 తేదీలలో గ్రామీణ యువజన మందిరం 61వ వార్షికోత్సవం సందర్భంగా ఉమ్మడి విశాఖజిల్లా ఆహ్వాన నాటిక ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు గ్రామీణ యువజన మందిరం అధ్యక్షులు ఆడారి శ్రీకాంత్ తెలిపారు.స్థానిక నందీశ్వర కళా ప్రాంగణం తులసి కళావేదిక వద్ద ఈనెల 14వ తేదీ గురువారం రాత్రి 7 గంటలకు కర్రి అప్పారావు, మల్లయ్యమ్మ జ్ఞాపకార్థం వారి మనువడు టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి,భీమిలి నియోజకవర్గ పరిశీలకులు కర్రి సాయికృష్ణ సౌజన్యంతో శ్రీ గౌరీ నటరాజా డ్రమెటిక్ అసోషియేషన్,పెందుర్తి వారిచే "చీమా.. చీమా... ఎందుకు కుట్టావ్..! నాటిక ప్రదర్శన, అనంతరం రాత్రి 8:30 గంటలకు గ్రామీణ యువజన మందిరం కమిటీ వారి ఆర్థిక సౌజన్యంతో "మాతృదేవోభవ" నాటిక ప్రదర్శన ఉంటుందన్నారు.అలాగే 15న శుక్రవారం రాత్రి 7 గంటలకు ఐ కిడ్స్ అకాడమీ ఆఫ్ ఆర్ట్స్, మునగపాక వారి ఆధ్వర్యంలో కూచిపూడి,భరనాట్యం,సాంస్కృతిక కార్యక్రమాలు కళా ప్రదర్శన,అనంతరం రాత్రి 9 గంటలకు పెంటకోట పరదేశినాయుడు (మాజీ పాల సంఘం అధ్యక్షులు) వారి జ్ఞాపకార్థం కుమారుడు పెంటకోట ఓంశ్రీను, ఆనంద రామకృష్ణ ఆర్థిక సౌజన్యంతో నటరాజ ఆర్ట్స్ మునగపాక వారిచే 'గీత దాటితే నాటిక ప్రదర్శన ఉంటుందన్నారు.ఈ సమావేశంలో కోశాధికారి ఆడారి లక్ష్మణరావు,ఉపాధ్యక్షులు మళ్ల రామజోగి నాయుడు,బుద్ధ నాగు,కేవీఎస్ అప్పారావు పాల్గొన్నారు.

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ను కలిసిన నాయకులు

విశాలాంధ్ర-రాంబిల్లి/మునగపాక: వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రిని తాడేపల్లిలో మాజీ ఎమ్మెల్యే, యలమంచిలి నియోజకవర్గ అధ్యక్షులు కరణం ధర్మశ్రీ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో నాలుగు మండలాలకు చెందిన ఎంపిపిలు,జెడ్పిటిసిలు కలిశారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకులతో మాట్లాడుతూ నాయకులకు,కార్యకర్తలకు పార్టీ ఎప్పుడూ తోడుగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయిలో ప్రజల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేయాలని సూచించారు.వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని కలిసిన వారిలో రాంబిల్లి జెడ్పీటీసీ దూళి నాగరాజు,యలమంచిలి ఎంపీపీ బోదెపు గోవింద్,యలమంచిలి పట్టణ,మండలాధ్యక్షులు బొద్దపు ఎర్రయ్య దొర, కొల్లి త్రినాథ్,రాంబిల్లి వైసీపీ సీనియర్ నాయకులు జి.శ్రీనుబాబు,గోకివాడ వైసీపీ నాయకులు నీరుకొండ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సంపద కేంద్రాలను పంచాయతీలకు ఆర్థిక వనరులను సమకూర్చే కేంద్రాలుగా తయారు చేయాలి

విశాలాంధ్ర-కోటవురట్ల: సంపద కేంద్రాల ద్వారా పంచాయతీలకు ఆదాయం: గ్రామాల్లో ఉన్న సంపద కేంద్రాలను పంచాయతీలకు ఆర్థిక వనరులను సమకూర్చే కేంద్రాలుగా తయారు చేయాలని ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నారు. బుధవారం డిప్యూటీ ఎంపీడీవో కూర్మరావు తో కలిసి ఆయన తంగేడు గ్రామంలో జరుగుతున్న పారిశుధ్య పనులను తనిఖీ చేశారు. పారిశుద్ధ్య కార్మికులు ప్రతిరోజు గ్రామాల్లో తిరిగి ప్రజల నుండి తడి చెత్త పొడి చెత్తను సేకరించి వాటిని సంపద కేంద్రాలకు తరలించాలన్నారు. సంపద కేంద్రాల్లో ఉన్న చెత్తను వర్మీ కంపోర్టుగా తయారుచేసి దానిని రైతులకు విక్రయించడం ద్వారా పంచాయతీలకు గణనీయమైన ఆదాయం సమకూరుతుందన్నారు. ఇంటి పన్నులు సకాలంలో వసూలు చేయాలని సూచించారు. వీధిలో చెత్తా చెదారం లేకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. మంచినీటి సరఫరా లో ఆటంకాలు లేకుండా ప్రజలకు నిరంతరం నీటి సరఫరా అందించాలన్నారు. వాటర్ ట్యాంకల్లో ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేయాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం సాధించవచ్చున్నారు. పంచాయతీ కార్యదర్శి రఘురాం నరసింహారావు పాల్గొన్నారు.

బీజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ జిల్లా పర్యటన విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-పాయకరావుపేట : బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ అనకాపల్లి జిల్లా పర్యటన విజయవంతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని బిజెపి అనకాపల్లి జిల్లా ఇంచార్జ్ కర్రి చిట్టిబాబు కోరారు. పాయకరావుపేట బిజెపి పార్టీ కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ బొల్లవరపు రత్న భరత్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా పివిఎన్ మాధవ్ బాధ్యతలు చేపట్టి రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తున్నారని తెలిపారు. ఇందులో భాగంగా అనకాపల్లి జిల్లాలో పర్యటిస్తారని, ఆయన పర్యటనను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలన్నారు. అలాగే స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురువేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆచంట శ్రీకాంత్, నియోజకవర్గ కన్వీనర్ శ్రీరంగ రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు వేముల వెంకటేశ్వరరావు, నక్కపల్లి మండల అధ్యక్షులు నానాజీ, పాయకరావుపేట పట్టణ అధ్యక్షులు కువల కుమార్, రాజు, కలిగట్ల మూల స్వామి, దాసరి జగదీష్, పిల్లి రాంబాబు, సూరిబాబు స్వామి, నాయుడు, ప్రవీణ్, దాడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

యువతలో మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

బుచ్చయ్యపేట ఎస్సై శ్రీనివాసరావు

విశాలాంధ్ర-బుచ్చయ్యపేట: మండల కేంద్రం బుచ్చయ్యపేట లోని జాజిమొగ్గల హై స్కూల్ విద్యార్థులతో సామాజిక న్యాయం సాధికార మంత్రిత్వ శాఖ ఇచ్చిన ఆదేశాలతో మాదకద్రవ్యాలు వినియోగం వాటి వలన కలిగే దుష్ప్రభావాల గురించి ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో భాగంగా స్థానిక ఎస్సై శ్రీనివాసరావు పాల్గొని విద్యార్థులకు మాదకద్రవ్యాలు వాడితే కలిగే దుష్ప్రభావాలను వివరించి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. అంతేగాక మాదకద్రవ్యాల వినియోగం మొదటిలో సరదాగా ఉన్నప్పటికీ చివరికి జీవితాన్ని నాశనం చేస్తుందని యువతరంలో మాదకద్రవ్యాల వ్యసనం తీవ్రమైన ఆందోళన కలిగిస్తుందని దీనివలన మాదకద్రవ్యాలు వాడే వారి కుటుంబాలే గాక సమాజం కూడా ప్రమాదకరమైన పరిణామాలకు దారితీస్తుందని దాని వలన విద్యార్థుల భవిష్యత్తు నాశనం అవుతుందని తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు తో పాటు అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



విశాలాంధ్ర-అచ్యుతాపురం : యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్ఐ సుధాకర్ అన్నారు . బుధవారం అచ్చుత జూనియర్ అండ్ డిగ్రీ కళాశాల ఆవరణంలో యాంటీ డ్రగ్ డే సందర్భంగా విద్యార్థులకు మత్తుపదార్థాల వాడకంపై కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించారు . ఈ సందర్భంగా ఎస్సై సుధాకర్ మాట్లాడుతూ ప్రతి కాలేజీలో 'యాంటీ డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేశామని , ర్యాగింగ్ లాంటివి జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు . ఎవరైనా డ్రగ్స్ విక్రయించిన, వాడకానికి ప్రేరేపించిన వెంటనే 100 నంబర్ కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని వారు సూచించారు . విద్యార్థుల చేత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేయించారు . ఈ కార్యక్రమంలో అచ్యుత విద్యాసంస్థల కరస్పాండెంట్ పల్లి శేషగిరిరావు , సీఐ వెంకట్రావు , కళాశాల ప్రిన్సిపల్ రాజాన సత్యనారాయణ , అధ్యాపకులు , సిబ్బంది , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .

అంతర్రాష్ట్ర ముఠాలపై అప్రమత్తం

విశాలాంధ్ర-చీపురుపల్లి: జిల్లాలో అంతరాష్ట్ర ముట్టాలు సంచరిస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని చీపురుపల్లి ఎస్సై ఎల్ దామోదర్ రావు అన్నారు. బుధవారం నాడు చీపురుపల్లి పట్టణంలోని పలు లాడ్జీలను ఆయన తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. అనుమానస్పద వ్యక్తులు ఎవరైనా వసతి కోరుతూ లాడ్జీలను ఆశ్రయిస్తే తమకు సమాచారం అందజేయాలని లాడ్జి నిర్వాహకులకు సూచించారు. ప్రధానంగా ఆధార్ కార్డులతో పాటు వారి సమీప బంధువుల ఆధార్ కార్డు ఫోన్ నెంబర్ కూడా తీసుకొని అప్రమత్తంగా ఉండాలి అన్నారు. ప్రత్యేకించి గంజాయి రవాణా దారులు కూడా సంచరిస్తున్న నేపథ్యంలో నూతన వ్యక్తులపైన అనుమానం వచ్చేవారు సమాచారం అందజేయాలన్నారు. అదేవిధంగా గ్రామాలలో కూడా కొత్త వ్యక్తులు ఎవరైనా సంచరిస్తే సమాచారం అందజేసి దొంగతనాన్ని నివారణకు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. సుదూర ప్రాంతాలకు ప్రయాణించేవారు ముందస్తుగా పోలీసులకు సమాచారం అందిస్తే ఇంటి పరిసరాల్లో బందోబస్తు ఏర్పాటు చేస్తామని గస్తీ కూడా నిర్వహిస్తామని ఈ సందర్భంగా ఆయన వివరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఇప్పటికే గ్రామాల వారీగా సందర్శన జరిపి గ్రామస్తులను చైతన్య పరుస్తున్నామని ఆయన వివరించారు. పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంగా చీపురుపల్లి మండలంలోని పలు గ్రామాలను ఎప్పటికీ పర్యటించడం జరిగిందని ఆయన తెలిపారు . ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు .

దేవస్థానం భూములకు బుధవారం ఎట్టకేలకు కౌలు వేలం

విశాలాంధ్ర-కశింకోట: మండల కేంద్రమైన కశింకోట వేణుగోపాల స్వామి ఆలయంలో దేవస్థానం భూములకు బుధవారం ఎట్టకేలకు కౌలు వేలం జరిగిం ది. మండలంలోని వెదురుపర్తి గ్రామంలో ఉన్న 7.54 ఎకరాల భూములకు వేలంపాట నిర్వహించగా దేవాదాయ శాఖకు రూ.1.76.200లు ఆదాయం సమకూరింది. గతంలో నిర్వహించిన వేలంపాటలో ఆయా భూములకు కేవలం రూ.77 వేలు ఆదాయం రాగా ఈ ఏడాది నిర్వహించిన వేలంలో అదనంగా రూ.33,200లు అదనపు ఆదాయం గణ నీయంగా పెరగడం విశేషం. గత నెల ఈ భూములకు వేలం నిర్వహించగా స్థానిక రైతుల నుంచి అభ్యంతరాలు రావడంతో వాయిదా వేసిన విషయం తెలిసిందే తిరిగి పోలీసులు, దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో ఆయా భూములకు వేలం నిర్వహించారు. సర్వే నెంబరు 53/ఎ, బిలో రెండున్నర ఎకరాలకు మేడిద గౌరీ శంకర్ రూ.13,600లకు, ఎకరా27సెంట్లకు గౌర సూరిబాబు రూ.8.700లకు, ఎకరా 7 సెంట్లకు పప్పల విజయ రూ.63,600లకు, ఎకరా80 సెంట్లకు మునగపాక పార్వతి రూ.10.800లకు వేలం దక్కించుకున్నారు. కాగా వెదురుపర్తి గ్రామ పరిధిలో ఉన్నసర్వే నంబరు 154లో 4.36 ఎకరాలు అప్పికొండ మాణిక్యం రూ.73,500లకు వేలం పాడుకొని దక్కించుకున్నారు. గతంలో ఇదే భూమికి రూ.33,500 ఆదాయం మాత్రమే వచ్చింది. ఈ దఫా పోటీ పెరగడంతో రూ.40వేలు అదనంగా ఆదాయం వచ్చిందని దేవాదాయ శాఖ కార్యనిర్వహణాధికారి సత్యనారాయణమూర్తి తెలిపారు. ఈ కార్యక్ర మంలో వేణుగోపాలస్వామి ఆలయ వ్యవస్థాపక చైర్మన్ రేజేటి రామాచార్యులు, అర్చకుడు రేజేటి మారుతి, దేవాదాయ శాఖ సిబ్బంది బి.వసంతకుమాం పాల్గొన్నారు.

మునగపాకలో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

విశాలాంధ్ర-మునగపాక: భారతదేశ 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు బుధవారం మునగపాక బీజేపీ మండల అధ్యక్షుడు మళ్ల కాశేశ్వరరావు,బీజేపీ నాయకులు ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఆగష్టు 15న భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతీ ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని కోరారు.జాతీయ జెండాలు చేతపట్టుకొని మండల కేంద్రం మునగపాక గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రాజాన సన్యాసినాయుడు,తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు పెంటకోట విజయ్,జనసేన పార్టీ మండల అధ్యక్షుడు టెక్కలి పరశురామ్,బీజేపీ జిల్లా సెక్రెటరీ చిన్నారావు,బీజేపీ సీనియర్ నాయకులు బద్దం సూర్యనారాయణ,జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ బొడ్డేడ భాస్కరరావు,ఏవీఎస్ సత్యనారాయణ,జిల్లా కార్యవర్గ సభ్యులు యల్లపు రాజేశ్వరరావు,బీర శ్రీనివాస్ రావు,మళ్ల రామ జోగి నాయుడు,నేషనల్ కాలేజీ స్టూడెంట్స్,కూటమి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భూదేవి చెరువు గర్భంలో చెట్లు వేలంపాట ఖరారు

విశాలాంధ్ర-సబ్బవరం : మండలంలోని అయ్యన్నపాలెం పంచాయతీ కి చెందిన భూదేవి చెరువు గర్భంలోని సరుగుడు చెట్లు వేలంపాట 49 లక్షల 70 వేలకు ఖరారు అయినట్లు ఈ వో ఆర్డి బి. చైతన్య తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూదేవి చెరువు గర్భంలోని సరుగుడు చెట్లు వేలంపాట లో 105 మంది వ్యాపారస్తులు పాల్గొని 50 వేల రూపాయలు చొప్పున ధరావత్తు చెల్లించారని తెలిపారు. ఈ వేలంపాటలో రావికమతం మండలం తట్టబంద గ్రామానికి చెందిన రాజాన నరసింహులు సరుగుడు చెట్లు వేలంపాటను 49 లక్షల 70 వేల రూపాయలకు దక్కించుకున్నారని తెలిపారు.ఈ వేలంపాటలో ఎటువంటి అల్లర్లు, గొడవలు జరగకుండా స్థానిక సీఐ జి. రామచంద్రరావు తమ పోలీసు సిబ్బందితో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసారు. ఈ కార్యక్రమంలో సబ్బవరం పంచాయతీ ఈవో రాజేశ్వరరావు, అయ్యన్నపాలెం గ్రామ కార్యదర్శి, సర్పంచ్ బుదిరెడ్ల శ్రీ లక్ష్మీ కనకరాజు, బుదిరెడ్ల రామకృష్ణ, తుంపాల నానాజీ, తుంపాల శివ,తుంపాల కోటేశ్వరరావు, సాగునీటి సంఘం సభ్యులు, ఆయుకట్టు రైతులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులూ.. మాధాకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

సబ్బవరం సిఐ జి. రామచంద్రరావు

విశాలాంధ్ర-సబ్బవరం: విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సబ్బవరం సిఐ జి. రామచంద్రరావు అన్నారు. మండలం లోని స్థానిక బి. ఆర్. అంబేద్కర్ గురుకులంలో బుధవారం విద్యార్థులకు నిషా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా అవగాహన కార్యక్రమం లో ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు .ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భారతదేశాన్ని మాదకద్రవ్యాల మరియు మద్యం వ్యసనాల నుండి విముక్తం చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. యువత మద్యం, మాదకద్రవ్యాలు, పొగాకు వంటివాటి జోలికి వెళ్ళకూడదని, వ్యసనాలకు అలవాటు పడకూడదని సూచించారు.పాఠశాలలు, కళాశాలలు, గ్రామాల్లో డ్రగ్స్ మరియు మద్యం దుష్ప్రభావాలపై ప్రజల్లో చైతన్యం కల్పించడానికి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాదకద్రవ్యాలపై ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, పోలీసులు సమగ్ర పోరాటం చేయడం ద్వారా నివారణ చేయవచ్చునన్నారు. ముఖ్యంగా 15-35 ఏళ్ల వయసు గల యువతను వ్యసనాల బారిన పడకుండా కాపాడమే ఈ కార్యక్రమ ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ రామకృష్ణ, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నర్సీఎట్నం రూరల్ ఎస్సై పి. రాజారావు పిలుపు

విశాలాంధ్ర-నర్సీపట్నం రూరల్: విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని నర్సీపట్నం రూరల్ ఎస్సై పి. రాజారావు పిలుపునిచ్చారు. నర్సీపట్నం మండలంలోని చెట్టుపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాదకద్రవ్యాల రహిత భారతదేశం ప్రచారంలో భాగంగా విద్యార్థులతో నషా ముక్త్ భారత్ అభియాన్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజారావు మాట్లాడుతూ . దేశాన్ని మాదకద్రవ్యాల రహితంగా మార్చడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. అనంతరం మనవహారం నిర్వహించి మాదకద్రవ్యాలతో కలిగే దుష్ఫలితాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా విద్యార్థులంతా మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి తమ సహచరులు మరియు కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించేలా ప్రతిజ్ఞ చేశారు.కార్యక్రమంలో జడ్పీ స్కూల్ చైర్మన్ పి. ఈశ్వరరావు , ప్రధాన ఉపాధ్యాయురాలు వి.సరోజిని , ఉపాధ్యాయులు , పోలీస్ సిబ్బంది , విద్యార్థులు పాల్గొన్నారు.

అన్నదాత సుఖీభవ ట్రాక్టర్ ర్యాలీ

విశాలాంధ్ర-పూసపాటిరేగ : ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు, నాతవలస టోల్గేట్ నుండి పూసపాటిరేగ ఏఎంసీ కార్యా లయం వరకు "అన్నదాత సుఖీభవ" ట్రాక్టర్ ర్యాలీ ఘనంగా నిర్వహిం చబడింది. కార్యక్రమంలో నెల్లిమర్ల నియోజకవర్గ శాసనసభ్యురాలు లోకం నాగ మాధవి రైతులతో భేటీ అయి, వారి సమస్యలను ఆత్మీయంగా ఆరాతీశారు. ర్యాలీలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మండల స్థాయి నాయకులు, జనసేన పార్టీ నాయకులు కోట్ల రఘు, జమ్మి రాజు,దుర్గా, కార్యకర్తలు, రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

గంజాయి అక్రమ రవాణా కేసులో ముద్దాయికి పదేళ్ల కఠిన కారాగార శిక్ష , రూ లక్ష/- జరిమానా

విశాలాంధ్ర-చోడవరం/చీడికాడ: గంజాయి అక్రమ రవాణా కేసులో నిందితుడు గొల్లవెల్లి శ్రీనివాసరావుకు 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.1,00,000/- జరిమానా విధిస్తూ, జరిమానా చెల్లించని పక్షంలో 2 సంవత్సరాల 6 నెలల అదనపు సాధారణ జైలు శిక్షను కూడా విధిస్తూ చోడవరం 9వ అదనపు జిల్లా జడ్జి హరి నారాయణ బుధవారం తీర్పు వెలువరించారు. దీనిపై పోలీసులు అందించిన వివరాలు ప్రకారం చీడికాడ మం డలం బయిలుపూడి గ్రామానికి చెందిన గొల్లవెల్లి శ్రీనివాసరావు (43) వ్యవసాయ వృత్తి చేసుకునేవాడని తెలిపారు. 2015 జూలై 9వ తేదీ ఉదయం 6 గంటల సమయంలో, చీడికాడ ఎస్సై ఏ.కోటేశ్వరరావు సిబ్బందితో కలిసి చెట్టుపల్లి గ్రామం చెరుకు కాటా వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, ఏపీ 31, బీసీ 1568 నంబర్ మోటార్ సైకిల్ పై గంజాయి రవాణా చేస్తున్న నిందితుడు శ్రీనివాసరావును పోలీసులు చూసి, పట్టుకుందామంటే పారిపోవడానికి ప్రయత్నించాడు అన్నారు. వెంటనే పోలీసులు అతడిని అదుపులోకి తీసుకొని, మోటార్ సైకిల్ పై అక్రమంగా ప్లాస్టిక్ మూటలో తరలిస్తున్న 20 కిలోల గంజాయిను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడు పాడేరు చుట్టుపక్కల ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయిని తక్కువ ధరకు కొనుగోలు చేసి అర్జునగిరి నుండి చెట్టుపల్లి మీదుగా అనకాపల్లికి తీసుకెళ్తూ, గుర్తు తెలియని వ్యక్తులకు అధిక ధరకు అమ్మేందుకు ప్రయత్నిస్తున్నట్టు దర్యాప్తులో తేలిందన్నారు. పోలీసులు మధ్యవర్తుల సమక్షంలో నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని తెలియజేశారు. ఈ కేసులో ఎస్సై ఏ.కోటేశ్వ రరావు దర్యాప్తు జరిపి, న్యాయస్థానంలో అభియోగ పత్రం దాఖలు చేయగా, చోడవరం అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ యూ. వెంకటరావు న్యాయస్థానంలో సమర్థంగా వాదనలు వినిపించారన్నారు. సాక్ష్యాధారాల ఆధారంగా గౌరవ న్యాయస్థానం నిందితుడికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ. 1,00,000/- జరిమానా, జరిమానా చెల్లించని పక్షంలో 2 సంవత్సరాలు 6 నెలల అదనపు జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చినట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, అప్పటి దర్యాప్తు అధికారి ఎస్సై ఏ.కోటేశ్వరరావు, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ యూ. వెంకటరావు, చీడికాడ పోలీసులు, కోర్టు మానిటరింగ్ సెల్ సిబ్బందికి, ఈ విజయానికి కృషి చేసిన వారికి అభినందనలు తెలిపారు.

సి ఎల్ సి చర్చ్ అధినేత సేవలు అభినందనీయం : ఎమ్మెల్యే రాజు

విశాలాంధ్ర:-బుచ్చయ్యపేట : గ్రామీణ ప్రాంతాలలో సి ఎల్ సి చర్చ్ అధినేత సుదీర్ మహంతి సేవలు అభినందనీయమని చోడవరం శాసనసభ్యులు కే ఎస్ ఎన్ ఎస్ రాజు ప్రశంసించారు. మండలంలోని బంగారు మెట్ట, ఎల్బిపురం గ్రామాలలోని పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం చేయడానికి స్టీల్ కంచాలు తో పాటు గ్లాసులు పంపిణీ చేశారు అదేవిధంగా గ్రామంలోని మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు వితరణగా అందించి పలు త్రాగునీటి బోర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ అమెరికా దేశంలో పుట్టి మన దేశంలో మారుమూల ప్రాంతాలలో సేవలు చేపడుతున్న దారెల్ నైటు, లియానా, లోక్, లిసాలను ప్రజానీకానికి పరిచయం చేసి సిఎల్సి చర్చి అధినేత సుధీర్ మహంతిని ఘనంగా సత్కరించి అభినందించారు. అనంతరం సిఎల్సి చర్చ్ అధినేత మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఇప్పటి వరకు తమ సంస్థ ద్వారా అనేక సేవ కార్యక్రమాలు చేపట్టామని భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. అమెరికా నుండి విచ్చేసిన అతిధులు మాట్లాడుతూ భారతీయ సంస్కృతులు, సాంప్రదాయాలు వంటకాలు మాకు ఎంతగానో నచ్చాయని కొనియాడారు. కార్యక్రమంలో విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, మాజీ సర్పంచ్ తమరాన దాసు, మాజీ జడ్పిటిసి సభ్యులు కోటేశ్వరరావు, ఎంపీటీసీలు పోరం అధ్యక్షులు దేవర అప్పారావు, టిడిపి మండల యూత్ లీడర్ సాయం శేషు, మోదకొండ మాలే కమిటీ చైర్మన్ దొండ గిరి తోపాటు పలువురు సర్పంచులు నాయకులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే రాజు బంగారు మెట్ట ఆర్ బి కే కేంద్రంలో రైతులకు ఇన్పుట్ సబ్సిడీపై ఎరువులను అందజేశారు.

రోడ్డు నిర్మాణంలో భద్రతా ప్రమాణాలకు తూట్లు...

చింతపాక పెదమదిన రోడ్డు నిర్మాణం పై ప్రజాసంఘాల ఆగ్రహం

విశాలాంధ్ర-బుచ్చయ్యపేట : ఎర్ర వాయి ప్రాంతం నుండి మండల కేంద్రానికి ప్రధాన రహదారిగా చెప్పుకుంటున్న చింతపాక పెదమదిన రోడ్డు నిర్మాణంలో కాంట్రాక్టర్ ఎటువంటి భద్రతా ప్రమాణాలు పాటించకుండా పనులు కానిస్తుండడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. రోడ్డుకు ఇరువైపులా ఉండాల్సిన బెర్మలు రెండు మీటర్లు కూడా అస్తవ్యస్తంగా చేయడమే కాక రోడ్డుకు ఇరువైపున ఉన్న రైతుల పంట పొలాల నుండి మట్టిని తీసి బెర్మల కొరకు ఉపయోగించడం వలన భవిష్యత్తులో రోడ్డు దిగిపోయే ప్రమాదం ఉందని ఇప్పటికే కొన్నిచోట్ల లూజు మట్టి కారణంగా వాహనాలు దిగిపోతున్నాయని రోడ్లకు ఇరువైపులా ఆక్రమణల కారణంగా చింతపాక గ్రామం జంక్షన్లో లారీలు, స్కూల్ బస్సులు వంటి వాహనాలు తిరగడానికి అవకాశం లేదని కొన్నిచోట్ల డేంజర్ జోన్లు ఉన్నప్పటికీ భద్రతా ప్రమాణాల రీత్యా ఆక్రమణలు తొలగించకుండా రోడ్డు నిర్మాణం చేపడుతున్నారని దాని వలన జరిగే ప్రమాదాలకు ఎవరు బాధ్యత వహిస్తారని ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని పలు ప్రజా సంఘాల చెబుతున్నప్పటికీ వారి మొరలను పెడచెవిని పెడుతూ రోడ్డు నిర్మాణ పనులు చేయడం తగదని రోడ్డు నిర్మించే సమయంలోనే ఆక్రమణలు తొలగించకపోతే వాటి వలన భవిష్యత్తులో చాలా ప్రమాదాలు చవి చూడవలసి వస్తుందని దీనిని అధికారులు దృష్టిలో పెట్టుకుని క్షేత్రస్థాయిలో సమగ్రంగా పర్యవేక్షించి భద్రతా ప్రమాణాలు పాటించే విధంగా పనులు జరపాలని సంబంధించిన రోడ్డు కాంట్రాక్టర్కు ఆదేశాలు ఇవ్వాలని పలు ప్రజా సంఘాలు కోరుతున్నాయి.

రూరల్ మిల్క్ పార్లర్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఏర్పాటు

విశాలాంధ్ర-కశింకోట: విశాఖ డెయిరీ అనకాపల్లి యూనిట్ ఆధ్వర్యంలో ,మండలంలోని బయ్యవరం లో బుధవారం రూరల్ మిల్క్ పార్లర్ ,డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను నూతనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి, విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన చేతుల మీదగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం స్థానిక విశాఖ డెయిరీ పాలక వర్గ సభ్యులు మరియు యలమంచిలి మున్సిపల్ ఛైర్ పర్సన్ పిల్లా రమా కుమారి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమం లో చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ కె. వి ప్రసాద్ ,మార్కెటింగ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ హరి, చీఫ్ మేనేజర్ సీ హెచ్ సోమునాయుడు, ట్రస్ట్ డైరెక్టర్ తులసిరామ్,యూనిట్ మేనేజర్ శరగడం రమణ , మార్కెటింగ్ మేనేజర్ ప్రకాష్, స్థానిక నాయకులు, పాల సంస్థ ల అధ్యక్షులు, పాలక వర్గ సభ్యులు పాల్గొన్నారు.

అభివృద్ధే ధ్యేయంగా పనిచేద్దాం

విశాలాంధ్ర-అచ్యుతాపురం: అభివృద్దే ధ్యేయంగా పనిచేద్దామని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన అచ్యుతాపురం ఎస్ కే ఆర్ ఫంక్షన్ హాల్లో టీడీపీ, జనసేన బిజెపి ల సమన్వయ సమావేశం నిర్వహించారు . ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్, ఏపీ రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు , లాలం భవాని భాస్కర్, బిజెపి కన్వీనర్ రాజాన సన్యాసినాయుడు హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మూడు పార్టీల సమన్వయంతో కలిసి పని చేస్తే నియోజకవర్గ అభివృద్ధి వేగంగా జరుగుతుందన్నారు . యలమంచిలి నియోజకవర్గంలో ప్రజల అభివృద్ధి లక్ష్యంగా ప్రతి నాయకులు , కార్యకర్త , క్యాడర్ విధిగా వ్యవహరించాలని సూచించారు . ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల జనసేన , టిడిపి , బిజెపి నాయకులు , కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

మాదక ద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి



విశాలాంధ్ర-పాయకరావుపేట: మాదక ద్రవ్యాలకు విద్యార్థులు దూరం గా ఉండాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ కే.లలిత తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల చేత మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాదకద్రవ్యాలు సేవించడం వలన కలిగే నష్టాలు వివరించారు. మాదక ద్రవ్యాలు సేవించి విద్యార్థుల జీవితం నాశనం చేసుకోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శైలజ, ఉపాధ్యాయులు, అంగన్వాడి కార్యకర్తలు నూకరత్నం, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ...

విశాలాంధ్ర-వంగర : స్వాతంత్ర్య దినోత్సవం ను పురష్కరించు కొని వంగర వివేక్ మాస్టర్ మైండ్స్ పాఠశాల ఆవరణలో బుధవారం ముందస్తుగాస్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గాంధీజీ, సుభాష్ చంద్రబోస్ భారతమాత ...జాన్సీలక్ష్మీభాయి అల్లూరి సీతారామరాజు జాతీయ నాయకు లు వేషధారణ .. లు ఆకట్టుకున్నాయి.అనంత రం పాఠశాల విద్యార్థుల చే హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు... వ్యాస రచన డిబేట్ చిత్రలేఖన పోటీలు.. దేశభక్తి గీతాలు పోటీలు... నిర్వహించారు. ఇందులో పాఠశాల ప్రిన్సిపాల్ .. బెవర . ఈశ్వరరావు ... కంబాల రమేష్ డైరెక్టర్ కె.పారినాయుడు కరెస్పాండెంట్ .. మెరగల నేతాజీ ఉపాధ్యయ సిబ్బంది పాల్గొన్నారు..

ఘనంగా విజయాంజనేయ స్వామి ఆలయం ప్రారంభం

విశాలాంధ్ర-వి. మాడుగుల: మాడుగుల గాంధీ పార్క్ వద్ద వెలసియున్న శ్రీవిజయాంజనేయ స్వామి వారి నూతన ఆలయం బుధవారం ప్రరపారంభించారు. వేద పండితులు అల్లంరాజు వెంకట సుబ్రహ్మణ్యశర్మ ఆధ్వర్యంలో శ్రీసీతారాముల వారి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామివారి హోమం, విగ్రహ ప్రతిష్ట, నూతన ఆలయ గోపురం పై కలశ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం భారీ అన్నసమారాధన ఏర్పాటు చేశారు. స్వామివారికి రాష్ట్ర మాజీ ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు దర్శించుకున్నారు. అదే విధంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు, మాజీ సర్పంచ్ దంగేటి సూర్యారావు, సర్పంచులు గొల్లవిల్లి సంజీవరావు, యడ్ల కళావతి, ఎంపివి టి.రాజారామ్, జిల్లా ఆర్యవైశ్య సంఘ ఉపాధ్యక్షులు శ్రీనాథు శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ జవ్వాది వరహాలు తదితరులు కూడా దర్శించుకోవడం జరిగింది.

సీతం కాలేజ్‌లో నశా ముక్త భారత్ అభియాన్ - ఫ్రీడమ్ ఫ్రమ్ అడిక్షన్ అవగాహన కార్యక్రమం



విశాలాంధ్ర విజయనగరం టౌన్ : సీతం కళాశాలలో నశా ముక్త భారత్ అభియాన్ %-% ఫ్రీడమ్ ఫ్రమ్ అడిక్షన్ అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్‌ఛార్జ్, బ్రహ్మ కుమారీస్ బి.కే. రాజయోగి అన్నపూర్ణ , జిల్లా నిషేధ, ఎక్సైజ్ అధికారిబి. శ్రీనాధుడు, యు. విజయ్ కుమార్(ఈగిల్ హెడ్ కానిస్టేబుల్)హాజరయ్యారు. ఈ సందర్భంగా బి.కే. రాజయోగి అన్నపూర్ణ మాట్లాడుతూ, వ్యసనాల నుండి బయటపడటానికి ఆత్మవిశ్వాసం, ఆత్మ నియంత్రణ, సానుకూల ఆలోచన చాలా అవసరమని. మన అంతరంగ శక్తిని పెంపొందించుకోవడం ద్వారా మాత్రమే వ్యసనాలను జయించగలమని తెలిపారు. బి. శ్రీనాధుడు మాట్లాడుతూ, వ్యసనాలు వ్యక్తిగత ఆరోగ్యం, కుటుంబ సౌఖ్యం, సమాజ ప్రగతిపై తీవ్ర ప్రభావం చూపుతాయని వాటి నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై, నశా ముక్త భారత్ నిర్మాణంలో ముందుండాలన్నారు. అనంతరం, ఈగిల్ ు ఎలైట్ యాంటీ నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్ నుండి ఈగిల్ సెల్ సభ్యులుయు. విజయ్ కుమార్ (ఈగిల్ హెడ్ కానిస్టేబుల్), జె. వెంకటేష్ (ఈగిల్ కానిస్టేబుల్)లి, ఎం.ఆర్. కోటేశ్వరరావు (ఈగిల్ కానిస్టేబుల్), పి. లక్ష్మణరావు (ఈగిల్ కానిస్టేబుల్), తమ అనుభవాలను పంచుకున్నారు. వారు మత్తు పదార్థాల నిరోధక చర్యలు, గరుడా బృందంతో కలిసి నిర్వహించిన తనిఖీలు, అలాగే యువతలో అవగాహన పెంపొందించేందుకు చేపట్టిన కార్యక్రమాల గురించి వివరించారు. డైరెక్టర్ మజ్జి శశిభూషణరావు మాట్లాడుతూ, వ్యసనాలపై అవగాహన కలిగించడం నేడు అవసరమని మనస్సు స్థిరంగా ఉంటేనే అలవాట్లపై నియంత్రణ సాధ్యమన్నారు. ప్రిన్సిపాల్ డా. డి.వి. రామమూర్తి మాట్లాడుతూ, ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల్లో మానసిక బలాన్ని పెంచుతాయని. ఇవి సమాజానికి ఉపయోగపడే బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు...